# కర్నూలు | నంద్యాల



# వార్త



9 ఆగస్టు , 2022 మంగళవారం పేజీలు 4


## అధికవర్షాలపై అప్రమత్తంగా ఉండండి..

**- లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించండి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల, ఆగష్టు 8, ప్రభాతవార్త:** గత ఐదురోజులుగా కురుస్తున్న బారీ వర్షాలకు నంద్యాల జిల్లా ప్రాంతంలోని వాగులు, వంకలు, కుందూనది పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మరో రెండురోజులు జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేసేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. సోమవారం ఆర్‌ఎఆర్‌ఎస్‌లోని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికవర్షాలు కురిసే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. కుందూనది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేసేందుకు మండల, జిల్లాస్థాయి అధికారులు స్థానికంగా ఉండి ప్రజలను కాపాడాలన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల వాటర్ లెవెల్స్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నదులకు, కాల్వలకు గండ్లుపడిన వెంటనే పూడ్చేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్దంగా ఉండాలని అదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు పంటనష్టపరిహారం అంచనా వేయాలని ఉద్యానవన పంటలు, పశుసంపద నష్టాన్ని కూడ అంచనా వేసి నివేదికలు అందించాలని అధికారులను అదేశించారు. రోడ్లపై గుంతలుపడి ఉన్నవాటిని సరిచేయాలని సూచించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖాధికారిని కలెక్టర్ అదేశించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎపీఎస్‌పిడిసిఎల్ అధికారులు కలెక్టర్ అదేశించారు. వర్షాకాలంలో సంభవించే వరదలపట్ల కూడ అప్రమత్తంగా ఉండాలని అదేశించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమరివీడు బిటిరోడ్డుకు ..భూమి పూజ

**గోనెగండ్ల ఆగస్టు 8 ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ కమిటి నిధుల కింద రూ.3కోట్ల,16లక్షలతో పెద్దమరివీడు నుంచి ఎర్రకోట వరకు బిటి రోడ్డు పనుల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇన్‌చార్జి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించారు.ముందుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇన్‌చార్జి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డిలకు క్లాస్‌వన్ కాంట్రాక్టర్ గాజుల అమరేశ్వరప్ప వారికి ఘన స్వాగతం పలుకుతు శాలువ కపి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమరివీడు నుండి ఎరక్రోట వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించారు.అలాగే ఐదు గ్రామలకు బిటి రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు.వైసిపి ప్రభుత ్వంలో గ్రామాలు అభివృద్ధి చేశారని అన్నారు.పలు సంక్షేమ పథకాలు పంపిణీ చేశారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్,ఎమ్మిగనూరు జడ్పిటిసి సభ్యుడు సొగనూరు భీమిరెడ్డి,గోనెగండ్ల మండల ఎంపీపీ తనయుడు టి.బందేనవాజ్, పెద్దమరివీడు వైస్ సర్పంచ్ నరసన్న ఆచారి,మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మన్సూర్,గోనెగండ్ల మండల కన్వీనర్ దొరబాబునాయుడు, భాస్కర్‌రెడ్డి డిఎంఎస్ జమంగీర్ తదితరులు పాల్గొన్నరు.



- పోలీసులకే రక్షణ లేని నంద్యాల పట్టణం..
- సామాన్యుని పరిస్థితి ఏమిటి?
- చెలరేగిపోతున్న గ్యాంగ్‌లు...
- మహిళా ఎస్ఐని ఫోన్‌లో బేదిరించినా.. చర్యలు శూన్యం

**నంద్యాల, ప్రభాతవార్త :**



**నంద్యాల రౌడీల రాజ్యం రాజ్యమేలుతుంది. పట్టణంలో అనేక సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికి పోలీస్ వ్యవస్థ చూసి చూడనట్లు వ్యవహారిస్తుండడంతో రౌడీషీటర్లల ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు దందాలకు పాల్పడడమే కాకుండా చివరికి హత్యలు చేయడానికి కూడ వెనుకాడడం లేదంటే ఏస్థాయిలో ఉన్నారోనని పట్టణ ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు పోలీస్‌లనే దారుణంగా హత్యలు చేస్తుంటే సామాన్యుల పరిస్థితి ఏవిధంగా ఉందో నంద్యాల్లో పరిస్థితి అర్థమవుతుంది.**

గతనెలన్నర క్రితం హోంగార్డుగా పనిచేస్తున్న రాజశేఖర్ సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్ దగ్గర దారుణంగా హత్య చేసిన సంఘటన మరువకముందే తాజగా అదివారం రాత్రి డిఎస్పీ కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ సురేంద్ర (35) విధులు నిర్వహించి ఇంటికి వెళ్తుండగా దుండగులు ఆటోలో వేసుకొని నోటిలో గుడ్డలు కుక్కి కత్తులతో తీవ్రంగా పొడిచి పట్టణ శివారులోని చెరువుగట్టుపై పడేశారు. దీనికి గతంలో ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు అనాటి ఎస్పీకి పట్టణంలోని రౌడిషీటర్ల లిస్టు పంపించారన్న అక్కసుతో కొంతమంది ఈవిధంగా పాల్పడినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి.నిజనిజాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది. పట్టణంలో కొన్ని రోజుల కిందట సాయిబాబానగర్‌లో ఓ హత్య జరిగింది.

• వివరాలు 2లో

# నిన్న హోంగార్డ్.. నేడు కానిస్టేబుల్ నేడు ఎవరు..!





## సమ ధర్మంతో కూడిన త్యాగమే.. మొహర్రం

- త్యాగాలను స్మరించుకునే పర్వదినం..
- ఇస్లాం క్యాలెండర్‌లో మొట్టమొదటి నెల..
- నేడు షహదత్ సందర్భంగా పీర్ల ప్రదర్శన
- షహదత్..షర్బత్, రోటీలు ప్రత్యేకం..
- ముస్లీం సోదరులకు అత్యంత పవిత్ర దినం..
- నేడు మొహర్రం (పీర్ల) పండుగ..

**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :**

"శాంతి.. సమధర్మం.. మానవత్యం.. త్యాగం.. కలగలిసినదే మొహర్రం పర్వదినం..త్యాగ నిరతికి ప్రతీకగా ముస్లీంల మొదటి నెల మొహర్రం నిలుస్తుంది.. ప్రాణ త్యాగాలు చేసిన ప్రవక్తలను స్మరించుకుంటూ ఈ నెలను సంతాప దినాలుగా ముస్లీంలు జరుపుకుంటారు. ఈ నెల్లాళ్ల వారు ప్రాపంచిక సుఖ సంతోషాలకు దూరంగా గడుపుతారు.. జిల్లా వ్యాప్తంగా మొహర్రంను మంగళవారం నిర్వహించుకుంటున్నారు"..మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రంను హిందూ, ముస్లీంలు నిర్వహిస్తారు.. హుస్సేన్, ఆయన పరివారం అమరత్వం పొందిన రోజు(షహదత్) సందర్భంగా మొహర్రంను జరుపుకుంటారు..

**ముస్లీంలు విశ్వసించే హిజ్రీ క్యాలెండర్ మాసమే మొహర్రం..** ఈ నెలలో ముస్లీంలు సంతాప దినాలు జరుపుకొంటారు. ఇస్లాం మత ప్రవక్త మహ్మద్ మనవడు ఇమాం హుస్సేన్‌తో పాటు ఆయన అనుచరులు 72మంది వీర మరణం పొందగా ఆ గుర్తుగా వారి పేర్ల మీద 'పీర్లు' ప్రతిష్టించి విషాద గీతాలు పఠిస్తూ వారి మరణం స్మరిస్తారు".. ఇస్లాం మతం కోసం ప్రాణ త్యాగం చేసిన ఇమాం హుస్సేన్ త్యాగాన్ని ఈ నెలలో స్మరిస్తారు. అంతేకాక నెల ప్రారంభం నుండి 6, 7, 8, 9 దినాలలో మొహర్రం కాగా 10వ రోజు షహదత్‌గా ఉపవాస దీక్షలు నిర్వహిస్తారని ముస్లీం మత పెద్దలు తెలుపుతున్నారు. ముఖ్యంగా ఈ మొహర్రంను శోక మాసమని, అలాగే ముస్లీంలు ఈ మాసంలో శుభకార్యాలు చేయరని, కొత్త దుస్తులు, వస్తువులు కూడా ఖరీదు చేయరని తెలుపుతున్నారు..

2లో

## అర్థరాత్రి దారుణ హత్యకు గురైన కానిస్టేబుల్..

**- హత్యాఘటనపై ప్రజల భయబ్రాంతులు**





**నంద్యాల క్రైం, ఆగష్టు 8, ప్రభాతవార్త:** నంద్యాల్లో డిఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేసు ్తన్న సురేంద్ర (35) దారుణ హత్యకు గురయ్యారు. డిఎస్పీ కార్యాలయం నుంచి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని రాజ్‌థియోటర్ సమీపంలో అర్థరా త్రి తనమోటార్ బైక్ కవర్ కుట్టించుకోవడానికి అక్కడి వెళ్లారు. అక్కడ కొందరు గుర్తుతెలియని దుండగులు మద్యం సేవిస్తున్నారా అని కానిస్టేబుల్ ప్రశ్నించారు. అక్కడున్న దుండగుడు ఆయన పోలీస్‌కానిస్టేబుల్ అయితే మాకేమిభయం అంటూ మద్యం బాటిల్‌తీసుకొని సురేంద్ర తలపై కొట్టారు. కానిస్టేబుల్ 6 మందిపై తిరగమల్లినా అయినప్పటికి దుండగులు కానిస్టేబుల్‌ను బయటకు తీసుకువచ్చారు. పారిపోతున్న కానిస్టే బుల్‌ను వెంటపడి నూనెపల్లె నుంచి వస్తున్న ఆటోను అటకాయించి కానిస్టేబుల్‌ను బలవంతంగా ఆటలో వేశారు. అరవకుండా నోట్లో బట్టలు నొక్కారు. మార్గమధ్యలో దుండగులు కానిస్టేబుల్‌ను యదలపై మారణాయుదాలతో పొడిచి చంపారు. పట్టణ శివారులోని ప్రాంతంలోకి తీసుకువెళ్లి చిన్నచెరువులో వేయాలని దుండగులు అభిప్రాయం మరలా ఏమైందో ఏమోకాని ఆటలో కానిస్టేబుల్‌ను తీసుకొని నంద్యాల ప్రభుత్వాసుపత్రి వైపు వెళ్లారు. మార్గమధ్యలో ముగ్గురు దుండగులు దిగిపోగా మరో ఇద్దరు సాయిబాబానగర్ ప్రాంతంలో దిగి వెళ్లారు. ఆటో డ్రైవర్ సహాయంతో రక్తగాయాలతో ఉన్న పోలీస్‌ను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు ప్రధమ చికిత ్సలోనే మృతిచెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన సంఘటనపై విచారణ చేశారు.

**కానిస్టేబుల్ మృతికి ఎస్పీ నివాళ్లు:** కానిస్టేబుల్ సురేంద్రకు జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎఎస్పీ రమణ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సిఐలు ప్రభాకర్‌రెడ్డి, సిఐ రమణ, కానిస్టేబుల్ మృతిదేహానికి ప్రభుత్వ లాంచనాలతో నివాళ్లు అర్పించారు. హత్యకు పాల్పడిన దుండగులను త్వరలో పట్టుకుంటామన్నారు. కానిస్టే బుల్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## II,379లు పలికిన పత్తి ధర..

**ఆదోని రూరల్,ఆగస్టు 8,ప్రభాతవార్త :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం పత్తి గరిష్ట ధర రూ.11,379లకు పలికిందని యార్డు కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు ఇలా వున్నాయి. పత్తి కనిష్ట ధర రూ.6,269,గరిష్ట ధర రూ.11,379లు,మద్య ధర రూ.10,350లు,వేరుశనగలు కనిష్ట ధర రూ.3,269, గరిష్ట ధర రూ.6,399లు,మద్య ధర రూ.5,381లు, ఆముదాలు కనిష్ట ధర రూ.6,456,గరిష్ట ధర రూ.6,666లు, మద్య ధర రూ.6,666లుగా ఉన్నట్లు ఆయన తెలిపారు.



## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం వైసిపితోనే సాధ్యం..!

**హాలహర్వి,ఆగస్టు 8,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాలు అందించడం వైసిపితోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారంమండల పరిధిలోని కామినహాలు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ముందుగా సర్పంచ్ కోనంకి పద్మజ భర్త జనార్థన్‌నాయుడు ,గ్రామపెద్దల ఆద్వర్యంలో మొహరం పండుగ సందర్బంగా పీర్ల దేవుళ్లకు మంత్రి గుమ్మనూరు జయరాం తన మొక్కుబడిలో భాగంగా ఆయన ఉన్న బరువుకు అన్ని కేజీల డబ్బును పీర్ల దేవుళ్లకు సమర్పించుకున్నారు. ఆయనతో పాటు తన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామస్తులు కామినహాలు గ్రామానికి రోడ్డు వేయాలని అలాగే మా గ్రామానికి బస్సుసౌకర్యం కల్పించాలని, గ్రామంలో అన్నిచోట్ల డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని



మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఇందుకు మంత్రి జయరాం స్పందిస్తూ కామినహాలు పంచాయతీకి రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయని ఈ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే రహదారికి రూ.1కోటి శాంక్షన్ అయిందని వారం రోజుల్లో ఆ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టన అభివృద్ధి,సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరి గడప వద్దకే పథకాలు అందుతున్నాయన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది, వాలంటరీలు అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాలుక కన్వీనర్ వీరేష్,మండల కన్వీనర్ భీమప్పచౌదరి,మండల ఎంపిపి నేటకంతమ్మ, జడ్‌పిటిసి లింగప్ప, సొసైటీ ఛైర్మన్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్‌లు ప్రహల్లాదగౌడ్,తిప్పారెడ్డి, నాగేంద్ర, బాలరాజ్,ఉలిగప్ప,హుసేన్,సురేంద్రరెడ్డి,లక్ష్మణ్,రంగ నాయకులు, రాజశేఖర్, రాము, విరుపాక్షి, దుర్గప్ప, ఎంపిడిఓ ఆంటోని,ఏపిఓ శ్రీనివాసులు, ఏటిఎం శివయ్య,ఏఓ శివశంకర్,సిఐ ఈశ్వరయ్య,ఎస్ఐ విజయ్‌కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా.. సంక్షేమ పథకాలు

**- ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి**

**52-బసాపురం(మంత్రాలయం),ఆగస్టు 8,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయాలకతీతంగా,అర్హతనే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్నామని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ భీ ంరెడ్డి నేతృత్వంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఎంఎల్‌ఏ మాట్లాడుతూ పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను చదివి వినిపించారు.గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తెలియజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా నిర్మాణంలో ఉన ్న సచివాలయ భవనంను పరిశీలించారు.అనంతరం సచివాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి పార్టీ ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ రాఘవరెడ్డి, తహశిల్దార్ చంద్రశేఖర్,ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప,ఏపిఎం జయశ్రీ, ఇంఛార్జ్ ఎంపిడిఓ ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి,విద్యుత్‌శాఖ ఏఈ గోవిందు,విద్యాధికారి మొయినుద్దీన్, పిఆర్‌జెఈ నరసింహులు,ఏపిఓ తిమ్మారెడ్డి,ఆర్ఐ ఆదాము తదితరులు పాల్గొన్నారు.



## అయ్యో..భాబోయ్.. అధ్వాన్న స్థితిలో రోడ్లు..!

**- పట్టించుకోని పాలకులు, అధికారులు**

**హొళగుంద,ఆగస్టు 8,ప్రభాతవార్త :** హొళగుంద-ఆదోని ప్రధాన రహదారిలో మోకాళ్లలోతు గుంతలు పడి రహదారి అధ్వాన్న స్థితికి చేరుకున్నా పాలకులు,సంబంధిత అధికారులు కానీ పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ల నుండి హొళగుంద-ఆదోని రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. 2019లో రోడ్డు నిర్మాణం కోసం రూ.కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎందుకు రోడ్డు పనులు ప్రారంభించడం లేదని సంబంధిత అధికారులను గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. హొళగుంద-ఆదోని 32కి.మీల రోడ్డు మొత్తం మోకాళ్లలోతు గుంతలు పడడంతో ప్రయాణికులు, గర్భిణిస్త్రీలు,విద్యార్థులు,వైద్యానికి ఆదోనికి వెళ్లే వారు తీ వ్ర అవస్థలు పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. అటు జిల్లా అధికారులు, ఇటు పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాథుడే లేడని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వందవాగిలి,గజ్జహళ్లి, పెద్దగోనెహాలు, కోగిలతోట, మార్లమడికి వెళ్లే ప్రధాన రహదారుల దుస్థితి అలాగే ఉందన్నారు. పత్రికల్లో ప్రచురించినా అధికారులకు చీమకుట్టినట్లు కూడ లేదన్నారు. అధికారులు నిద్రావస్థలో ఉన్నారన్నారు. అలాగే ఆదోని-హొళగుందకు వివిధ కార్యాలయాల్లో విధులు నిర్వహించడానికి ప్రభుత్వ అధికారులు ప్రతిరోజు రాకపోకలు చేస్తున్నారని పై అధికారులు ఎందుకు ఆలస్యమైందని అడిగితే రోడ్ల పరిస్థితి ఇలా ఉంది సమయపాలన ఎలా సాధ్యమవుతుందని సూటిగా సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మండలంలోని రోడ్లపై దృష్టిసారించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని మండల ప్రజలు సంబంధిత జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. మూడునెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశాల్లో ఆర్అండ్‌బి అధికారులు త్వరలోనే రోడ్డు నిర్మిస్తామని హామీలిచ్చి చివరకు నిధులు లేవని చేతులెత్తడం పరిపాటిగా మారిందన్నారు. రోడ్డు పనులు చేపట్టకపోతే ప్రజాసంఘాలు,స్వచ్ఛంధ సంస్థలు నిరసన కార్యక్రమాలు చేపడతామని మండల ప్రజలు హెచ్చరించారు.





# సమ ధర్మంతో కూడిన త్యాగమే.. మొహర్రం

**ధర్మం, సత్యం కోసం:** మొహర్రం నెలలో యూఫ్రటీస్ నది ఒడ్డున ఖర్బలా మైదానంలో మహమ్మద్ ప్రవక్త మనువడు శాంతి కాముకుడైన ఇమామ్ హుస్సేన్‌కు, ఇస్లాం ధర్మాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన ఇరాక్ రాజు యజీద్‌కు మధ్య యుద్ధం జరిగింది. యజీద్‌కు సమానమైన బల సంపత్తి లేనప్పటికీ, ధర్మం, సత్యం, న్యాయాన్ని కాపాడేందుకు ఇమామ్ హుస్సేన్ తప్పనిసరి పరిస్థితుల్లో యుద్ధానికి తలపడ్డారు. హుస్సేన్ అనుచరులు, కుటుంబ సభ్యులు, సైనికులు యుద్ధంలో అసువులు బాసారు. మహమ్మద్ ప్రవక్తకు ప్రతి రూపంలా భక్తులు భావించి దర్శించుకునే హజరత్ అలీ అక్బర్(హుస్సేన్ కుమారుడు), ఇమామ్ హసన్ 13 ఏళ్ల కుమారుడు హజరత్ ఖాసీం యుద్ధంలో పోరాడి అమరులయ్యారు.. హుస్సేన్ తన ఆరేళ్ల కుమార్తె సకీనా దాహం తీర్చేందుకు హజరత్ అబ్బాస్‌ను నదీ తీరానికి పంపగా, పొదల చాటు నుంచి అబ్బాస్‌ను యజీద్ సైన్యం అంతం చేసింది. హజరత్ హుస్సేన్ చిన్న కుమారుడు ఆరు నెలల వయసున్న హజరత్ అలీ సస్గర్ ఏడు రోజులుగా అన్న పానీయాలు లేక దాహంతో విలవిల్లాడు తుండగా 10వ రోజు తల్లిపాలు సైతం ఇంకిపోయిన దశలో తల్లి ఒడిలో రోధిస్తుండగా, ఆ పసికందును సైతం యజీద్ సైన్యం హతమార్చింది.. ఆ పసికందు కంఠం నుంచి కారుతున్న రక్తం భూమిపైన పడబోతుండగా భూమి ఒక్కసారిగా ప్రతిధ్వనించి హుస్సేన్ ఏ పాపం ఎరుగని ఆ పసికందు రక్తం నాపై పడితే ప్రపంచం అంతమయ్యేంత వరకు ఏ విధమైన ఆహార ధాన్యాలు నా నుంచి మొలకెత్తవు అని చెబుతుంది.. ఆ రక్తాన్ని ఆకాశం వైపు వేయబోయగా ఆకాశం కూడా ప్రతిధ్వనించి ఈ పసికందు రక్తం నా వైపు వస్తే ప్రపంచం అంతమయ్యేంత వరకు నా నుంచి ఒక్క వర్షపు జల్లు కూడా కురవదు..అని చెబుతుంది. నింగీ నేలా నిరాకరించిన ఆ రక్తాన్ని ఇమామ్ హుస్సేన్ తన ముఖానికి పూసుకుంటాడు. హుస్సేన్ మొహర్రం నెల 10వ రోజు యుద్ధ విరామంలో ప్రార్థనకు మోకరిల్లిన సమయంలో యజీద్ సైన్యం శిరస్సు ఛేదించి హతమార్చింది.. న్యాయం, ధర్మం పరిరక్షించేందుకు దైవం చూపిన మార్గంలో పయనించి రక్తం ధారపోసి ప్రాణాలు అర్పించిన హుసైన్-హసైన్ త్యాగనిరతికి షియాలు రక్తతర్పణం చేస్తారు..

**షర్బత్, రోటీలు:** ఇక ఈ మాసంలోని ప్రత్యేకంగా చెప్పుకోవల్సినవి కొన్ని తెలియజేశారు. పండుగలో షర్బత్, రోటీల ప్రాముఖ్యతను సంచరించుకుంటున్నాయి. కర్బాలా మైదానంలో ఇమాం హుస్సేన్, ఆయన అనుచరులు, పిల్లలు, మహిళలకు యజీద్ సైన్యం కనీసం మంచినీరు కూడా ఇవ్వని పరిస్థితి. ఈ స్థితి నేడు ఎవ్వరికి రాకూడదంటూ ముస్లీంలు నీళ్ల, లేక పాలలో బెల్లం తీపి, సొంపు కలిపి షర్బత్ తయారు చేసి అందరికి తాపుతారు. అంతేకాక ఆకలితో ఎవరూ మరణించరాదని చక్కెర, ఎండుఫలాలతో రొట్టెలు తయారు చేసి దానం చేస్తుంటారు. ఆ కాలంలో హుస్సేన్ పెరుగు అన్నం సద్ది కట్టుకుని వెళ్లారంటూ నేటికి పెరుగన్నం(బుత్తి) తయారు చేసి పంచుతారు.

**ఆకట్టుకునే అలాయ్, బలాయ్:** మొహర్రం పండుగలో ముఖ్యంగా మసీదుల వద్ద ఏర్పాటు చేసిన పీర్ల చావిడిల ఎదుట అలాయి(పెద్ద గుంత) తవ్వుతారు. దానిలో అగ్ని గుండాన్ని రాజేసి దాని చుట్టూ ప్రజలు, పీర్లు ఎత్తుతారు. యువకులు అసోయి- ధూలా ఆరతి-కాళ్ల గజ్జెల గమ్మతి, దూలదూలారే ఖాసీమా, దుమ్ము లేసరా ఖాసీమా, అంటూ వివిధ పాటలతో నృత్యాలు చేసుకుంటూ అగ్ని గుండం చుట్టూ తిరుగుతారు. వివిధ సన్నివేశాలతో కాలక్షేపం చేస్తారు. తెల్లవారు జామున 3 గంటలకు పీర్లను ఎత్తుకొని గ్రామాల్లో ఊరేగిస్తారు.

**రుధిర తర్పణం:** ధర్మసంస్థాపనే లక్ష్యంగా మహమ్మద్ ప్రవక్త మనమడు ఇమామ్ హుస్సేన్, ఆయన అనుచరులు 72 మంది చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరిస్తూ ముస్లీంలు తమ రుధిరం (రక్తం)తో జోహార్లు అర్పిస్తారు.. యా హుస్సేన్.. యా అలీ అంటూ గ్రామాల్లో మాతమ్ నిర్వహిస్తారు.. నుదుటిపై కత్తి గాట్లు పెట్టి రుధిర తర్పణం చేస్తారు.. కత్తులు, బ్లేడ్‌లు, గొలుసులతో ముస్లీంలు తమ శరీరాలను గాయపర్చుకుని రక్తం చిందిస్తారు..అనంతరం పీర్లతో ఊరేగింపు నిర్వహిస్తారు..

**చావిడిలలో పీర్ల ప్రతిష్ట:** ఇమామ్ హుస్సేన్ వీర మరణానికి నిదర్శనంగా చావిడిలల్లో పీర్లను ప్రతిష్టించి పదిరోజుల పాటు పూజించిన వీరు మాత్రం పూజలను కులమతాలకతీతంగా నిర్వహిస్తుంటారు.. 11వ రోజు తెల్లవారుజామున అగ్ని గుండంలో పీర్లు ప్రవేశించి ఊరంతా గ్రామోత్సవం నిర్వహిస్తారు.. అదే రోజు సాయంత్రం పీర్లను చావిడి నుండి తీసుకుని గ్రామ శివారులోని పొలిమేర వరకు తీసుకు వెళ్లి వాటిని శుభ్రం చేసి తిరిగి తీసుకురావడంతో మొహర్రం పూర్తవుతుంది.. మొహర్రం పండుగ రోజు ఉపవాసం చేస్తే ఏడాది పాటు ఫలితం ఉంటుందని ముస్లీం సోదరులు బలంగా నమ్ముతుంటారు.. ఇదే రోజు ఇంటిపెద్ద తన కుటుంబాన్ని ఇరుగుపొరుగు కుటుంబాల వారిని ఎంతో సంతోషంగా చూసుకుంటే అంత సంపాదన సిద్దిస్తుందని పెద్దలు బెబుతున్నారు..

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ** రాష్ట్రంలో పాటు జిల్లాలో కూడా ఈ మొహర్రం ప్రదర్శనలు గుంపులు, గుంపులుగా నిర్వహించరాదని, మొహర్రంలో ప్రజలు గుంపులుగా ఉండే అవకాశం ఉన్నందున ఘర్షణలకు అవకాశం ఉందని ఈ ప్రదర్శనలకు తక్కువ మంది మాత్రమే చేసుకోవాలని జిల్లా ఎస్పీ సింథిల్ కౌసిక్ ఆదేశాలు జారీ చేసారు...అందుకే పరిమితికి మించి తక్కువ మందితో దూరం పాటిస్తూ పీర్లను తరలించేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు..

# రేపటినుండి ప్రారంభం కానున్న.. శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

- ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ
- అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన శ్రీమఠం అధికారులు
- డిఎస్‌పి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు



**మంత్రాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 351వ ఆరాధన మహోత్సవాలు రేపటినుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు శ్రీమఠం అధికారులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపటిదినం అనగా 10వ తారీఖున సాయంత్రం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ధ్వజారోహనంతో ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ధ్వజారోహనంతో పాటు గోపూజ, అశ్వపూజ, ధాన్యపూజ, లక్ష్మిపూజ, శ్రీమఠం పరిపాలనా భవనాల పూజలు తదితర పూజలతో ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. రెండవ రోజు శాఖోత్సవం పూజలు నిర్వహిస్తారు. వివిధ రకాల ఆకుకూరలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మూడవ రోజు పూర్వారాధనలో భాగంగా శ్రీమఠానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. నాలుగవ రోజు మధ్యారాధనలో భాగంగా స్వామి వారికి గజవాహనసేవ, రజత మంటపోత్సవం, స్వర్ణ రథోత్సవం నిర్వహిస్తారు. ఐదవ రోజున ఉత్తరారాధనలో భాగంగా ప్రాతకాల పూజలు, వసంతోత్సవం పూజలు నిర్వహించి శ్రీ రాఘవేంద్రస్వామి మహారథోత్సవం నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో భాగంగా శ్రీమఠం ప్రాకారంలో భక్తులకు పండితులు, పురోహితులతో ప్రవచనాల కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు దేశంలోనివివిధ రాష్ట్రాల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు శ్రీమఠం ఆధ్వర్యంలో వివిధ రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా భక్తులకు ఉచిత అన్నదానం, వసతి సౌకర్యం, రవాణా సౌకర్యం, తాగునీరు, పార్కింగ్ సౌకర్యం, సిసి కెమెరాల ఏర్పాటు, భక్తుల రక్షణ ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల పుణ్య స్నానాలు ఆచరించడానికి ఇప్పటికే షవర్‌బాత్‌లు ఏర్పాటు ఛేశారు. పవిత్ర తుంగభద్ర నది ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో భక్తులు నదిలోకి వెళ్ళకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఆరు రోజులపాటు జరగే ఈ ఉత్సవాలలో పాల్గొనే భక్తులను అలరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో వేణునాదం, భక్తిపాటలు, భరతనాట్యం, కూచిపూడి తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉత్సవాలలో వివిధరంగాలలో సేవలు చేసిన వారికి శ్రీ రాఘవేంద్రస్వామి అనుగ్రహ అవార్డులను పీఠాధిపతి చేతుల మీదుగా అందిజేస్తారు. శ్రీమఠం ఆధ్వర్యంలో అనేకమందిదాతల సహకారంతో నిర్మించిన వివిధ నిర్మాణాలను ప్రారంభించడానికి పూనుకున్నారు. ఆదోని డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐ భాస్కర్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిన్న హోంగార్డు..నేడు కానిస్టేబుల్ ..రేపు ఏవరో?

దేవనగర్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఇరువర్గాలుగా మోటర్ సైకిల్ విషయంలో ఘర్షణపడ్డారు. ఆ సమయంలో ఓ వ్యక్తిని బ్లేడ్‌తో గొంతుకోసేందుకు ప్రయత్నించగా పోలీసులు దానిని బ్లేడ్‌కాదంటూ మోటర్‌సైకిల్ కీతోనే గీశాడని తెలపడం పలు అనుమానాలకు తావీస్తుంది. పట్టణంలో తెలుగుపేటకు చెందిన కొందరు యువకులు ఒకరిపై ఒకరు దాడిచేసుకోగా ఒకవర్గానికి మాత్రమే పోలీసులు వత్తాసు పలికారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకులు ఎలా చెబితే అలా నడుచుకోవడం పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరుగా వస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. చట్టప్రకారం విధులు నిర్వహించే పోలీసులు ఈరోజుల్లో కరువయ్యారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. మహిళా ఎస్ఐని ఓ నాయకుడు ఫోన్లో బెదిరించినప్పటికి ఆ వ్యక్తిపై ఎలాంటి చర్యలు లేకపోవడం పట్టణ ప్రజలు కొంత ఆశ్చర్యానికి లోనయ్యారు. పోలీసులు ఏ పనిచేసినా ఏవరికి తెలియకుండా చేసుకోవడం పరిపాటి అయింది. పట్టణంలో ఏ సంఘటనలు జరిగినా ఎలాంటి సమాచారం విలేఖరులకు కూడ ఇవ్వడం లేదని పత్రికా విలేఖరులు వాపోతున్నారు. విలేఖరులు ఫోన్‌చేసి అడిగితే తప్పా ఎలాంటి నేరం, ఘోరం, మర్డర్, దొంగతనం జరిగినా చెప్పెపరిస్థితి నంద్యాల జిల్లాలోని పట్టణ పోలీసులు చెప్పె పరిస్థితి లేదు. పట్టణంలో వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఫోర్తుటౌన్‌తో పాటు ట్రాఫిక్, సిసిఎస్, క్రైం బ్రాంచి పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. అయినా జిల్లా ఏర్పడిన తరువాత పట్టణంలో జరుగుతున్న సంఘటనలు దృష్టిలో వుంచుకొని పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటే తప్పా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు అడ్డుకట్టవేసే పరిస్థితి కనబడడం లేదని పట్టణంలోని మేధావి వర్గాలు వినిపిస్తున్నాయి.

జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి వివరణః కానిస్టేబుల్ సురేంద్ర హత్యపై జిల్లా ఎస్పీని ప్రభాతవార్త వివరణ అడగగా ఆటోను స్వాధీనం చేసుకున్నామని నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని నిందితులు ఎంతటివారైనా కఠినంగా చట్టబద్దంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకును ప్రారంభించిన ఆర్డీఓ

**ఆదోనిటౌన్, ఆగస్టు08, ప్రభాతవార్త ;** పట్టణంలోని విక్టోరియాపేటలో ప్రభుత్వ పంజాబ్ నేషనల్ బ్యాంకు నూతన శాఖను సోమవారం ఆర్డీఓ రామక్రిష్ణారెడ్డి, బ్రాంచి విజయవాడ సర్కిల్ హెడ్ క్రిష్ణమూర్తి ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి బ్యాంకులో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లడుతూ ప్రభుత్వ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా రుణాలు తీసుకొని సక్రమంగా కట్టి బ్యాంకు వారికి సహకరించాలన్నారు. అనంతరం విజయవాడ సర్కిల్ హెడ్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ 10530 బ్రాంచ్‌లు, 13,500 ఏటీఎంలు, రూ.18.51 లక్షల కోట్ల వ్యాపారంతో దేశంలోనే రెండో అతి పెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు అని చెప్పారు. బ్యాంకు విస్తీర్ణంలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే 130 శాఖలు ఉండగా, మరో కొన్ని శాఖలను రాబోవు కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. బ్యాంకు ప్రస్తుతం పీఎన్‌బీ మన్సూన్‌బొనంజా ఆఫర్‌లో అతి తక్కువ వడ్డీ రేట్లతో అన్ని గృహ, వాహన, మార్జేజ్ రుణాలతో ఎటువంటి ప్రాసెసింగ్, డాక్యుమెంట్ చార్జీలు లేకుండా రుణాలను అందిస్తుందన్నారు. వారితో పాటు బ్యాంకు మేనేజర్ కార్తీక్, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటేషన్‌పై విముఖత చూపిస్తున్న ఎఎన్ఎంలు

**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 8, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం ఎదుట ఉమ్మడి జిల్లాల్లోని రెగ్యులర్ ఇసి సెకెండ్ ఎఎన్ఎంలు సమావేశమై తమను సచివాలయాలకు డిప్యూటేషన్‌పై పంపడాన్ని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా నిరసించడమైందన్నారు. గత 20 నుంచి 25 సంవత్సరాలుగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసిన తమపై ఈవిధమైన కక్షసాధింపు చర్యలు సరికాదని అవేదన వ్యక్తం చేశారు. విద్యాసంవత్సరం మధ్యంలో ఈవిధంగా డిప్యూటేషన్‌లో పంపడంతో మా పిల్లల పాఠశాలల, కళాశాలల చదువులు తీవ్రంగా దెబ్బతింటాయని వారు తెలిపారు. వీరి పిల్లల చదువులు, వయస్సు అనారోగ్య సమస్యలు దృష్టిలో వుంచుకొని ప్రభుత్వానికి ఈ నిర్ణయాన్ని వాయిదా వేసి సాధారణ బదిలీల్లో అందరిని సీనియార్టీ ప్రకారం సచివాలయాలకు బదిలీచేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ జిల్లా అసోసియేషియేట్ ప్రెసిడెంట్ బి ప్రభాకర్‌రెడ్డి, కోడుమూరు తాలూక కార్యదర్శి పి కృష్ణారెడ్డి, ఎమ్మిగనూరు తాలూక ఉపాధ్యక్షులు సురేష్, సిఐటియు నంద్యాల అధ్యక్షులు నాగరాజు, మహిళా నాయకురాలు రోజ్ ప్రసన్న, మురళీ, రాధాబాయి, అహల్య, అన్నమ్మ, శ్రీదేవి, సుమారు 100 మంది పాల్గొని ఎపిఎన్‌జిఒ జిల్లా కార్యదర్శి వి జవహర్‌లాల్‌తో సమావేశమై చర్చించారు. సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ఆయన తెలిపారు.

# దెబ్బతిన్న మొక్కజొన్న పంట పరిశీలన

**బండిఆత్మకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్తః** మండలంలోని పరమటూరు గ్రామానికి చెందిన మదుగోపాల్ అనే రైతు కౌలుకుతీసుకొని 7.80 ఎకరాల్లో మొక్కజొన్న పైరులో కలుపు ఎక్కువ వుందని ప్రముఖ పురుగుల మందు ప్రతినిధి సూచన మేరకు పిచికారి చేసినప్పటి నుంచి మొక్కజొన్న పంట ఎదుగుదల ఆగిపోయింది. ఈవిషయంపై మండల వ్యవసాయ అధికారికి రైతు ఫిర్యాదుచేశారు. స్పందించిన మండల వ్యవసాయ అధికారి అయూబ్‌బాష మొక్కజొన్న పంట సందర్శించి ఎదుగుదల గురించి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనశోధన శాస్త్రవేత్తలకు తెలియజేశారు. డా.ప్రభాకర్, డా.శివరామకృష్ణ, డా.నరసింహులు శాస్త్రవేత్తలు సోమవారం గ్రామానికి చెందిన రైతు మధుగోపాల్‌కు చెందిన మొక్కజొన్న పంటను పరిశీలించి రైతు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజుల మొక్కజొన్నపంట ఎకరా చొప్పున కెంప్రా 36 గ్రాములు, అల్‌ట్రాజిన్ 500 గ్రాములు కలుపునివారణ మందు పిచికారి చేయడం జరిగిందని రైతు మధుగోపాల్ తెలిపారు. శాస్త్రవేత్తల మొక్కజొన్న నాములను సేకరించి ప్రయోగశాలలో పరిశీలించి రిపోర్టును తెలియజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి అయూబ్‌బాష, ఎంపిఇఓ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా.. పరీక్షలు

**కర్నూలు విద్య, ఆగస్టు 8, ప్రభాతవార్తః** జిల్లాలో ఓపెన్‌స్కూల్ ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్-2022 సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుంచి పదవ తరగతి పరీక్షలకు మొత్తం 458 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను ఐదవ రోజు పరీక్షకు 318 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవ్వగా 140 మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 623 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను ఐదవ రోజు పరీక్షకు 534 మంది హాజరవ్వగా 89 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారని ఎటువంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదుకాలేదని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

# స్పందనకు 59 ఫిర్యాదులు

**నంద్యాల క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల ఎస్పీ, ఎస్టీసెల్ రామాంజినాయక్ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 59 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను డిఎస్పీ ముఖాముఖీ మాట్లాడారు. సమస్యల విషయాన్ని తెలుసుకొని సంబంధిత అధికారులకు సమస్యలతో కూడిన ఆర్జీలను అధికారులకు పంపించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ స్పందనలో సివిల్ కేసులు, భార్యభర్తల విభేదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల మధ్య అస్తి వివేదాలు వచ్చాయన్నారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదుదారులకు ఓంకార దేవస్థానం వారు బోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల పట్ల కక్షదోరణి విడనాడాలి

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 8, ప్రభాతవార్తః** ఈనెల 10వ తేదిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వారికి రావాల్సిన నిధులు, బకాయిలు చెల్లించనందుకు నిరసనగా ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా ట్రెజరీ కార్యాలయల ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిలు తెలిపారు. సోమవారం ఎస్టీయు జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన పిఎఫ్, జిఐఎస్ నిదులు విడుదల చేయాలని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల జడ్పీపిఎఫ్, ఏపీ జిఎల్ఐ, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ ఉన్నాయని అందోళన వ్యక్తం చేశారు. కరువు భత్యాలను కోట్లాది రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నప్పటికి దారుణ మన్నారు. 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దుచేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను ఇవ్వాలని ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలను అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, గోపాలకృష్ణ, శ్రీనివాసులు, నాగరాజు, గురునాధ్, సోమయ్య, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దశమి ఉత్సవం.. పోటెత్తిన భక్తజనం..!

- వైభవంగా చింతలముని,నల్లారెడ్డి స్వాముల ఉత్సవాలు
- అడుగడుగున అశ్వానికి పూజలు
- ఎటుచూసినా జనంతో పులకించిన తంగరడోన





**ఆస్పరి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని తంగరడోన గ్రామం సోమవారం భక్తులతో పోటెత్తింది. ఈ దశమి ఉత్సవాలకు రాష్ట్రంలోని వివధ ప్రాంతాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలిరావడంతో గ్రామంలో ఎటుచూసినా భక్తజనమే కనిపించారు. ఆలయాల్లో స్వామివారి విగ్రహాలను ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. ఉదయం స్వామి వారికి గంగపూజ, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహామంగళారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో చింతలామునిస్వామి దేవాలయంలో తెల్లవారుజామున 4గం॥లకు స్వామివారి అశ్వానికి వెండి ఆభరనాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అశ్వంతో పాటు ఓబులేషు, బాలముని స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగిస్తూ గ్రామానికి 2కి.మీల దూరంలో కొండల్లో వెలసిన నల్లారెడ్డి స్వామి దేవాలయం వరకు అశ్వాన్ని ఊరేగింపుగా కొనసాగించారు. అక్కడ నల్లారెడ్డి స్మామికి ప్రత్యేకపూజలు, మహామంగళారతి ఇచ్చి తిరిగి చింతలామునిస్వామి ఆలయానికి సాయంత్రం 3.30గంటలకు చేరుకుంది. అశ్వానికి అడుగడుగున నిరాజనాలు పలికారు. ఈ దశమి ఉత్సవాల్లో భాగంగా మాలదాసరిలు ఉత్సవ విశిష్ఠతను భక్తులకు వివరించారు. అశ్వం చింతలముని దేవాలయం నుండి నల్లారెడ్డి స్వామి దేవాలయం వరకు వెళ్లేటప్పుడు అశ్వానికి భక్తులు మిఠాయిలు, పండ్లు, పలారాలు తినిపించారు. మిఠాయిలు తిన్నవారికి మేలు జరుగుతుందని వారి నమ్మకం. అశ్వం నెమ్మదిగా వెళ్లినా తిరిగి వచ్చేటప్పుడు వేగంగా రావడంతో భవిష్యత్తు కాలం బాగుంటుందని భక్తులకు నమ్మకం. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అలాగే ఉత్సవమూర్తులను వెండి కిరిటాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పార్వతి, సీతారామిరెడ్డి, సర్పంచ్ శంకరమ్మ, ఎంపిటిసి నరసప్ప, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గ్రామపెద్దలు వెంకన్న, పులికొండ రంగన్న, మాబూసాబ్, దస్తగిరి, వెంకటేష్, మునిస్వామి, రాజన్న, రుస్తుం తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ సాధనకై కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు8, ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ శివన్నారాయణ, మండల కన్వీనర్ జయరాముడుల ఆధ్వర్యంలో వర్గీకరణ సాధనకై నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు. సోమవారం వారి దీక్షలు 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శివన్నారాయణ, జయరాముడులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వంకరబుద్ధి చూపిస్తుందని వారు విమర్శించారు. మాదిగల పట్ల నిర్లక్ష్యం వీడి రానున్న పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే బీజేపీ పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వారన్నారు. మాదిగల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌కు చెందిన సుబ్బరాయుడు, మధు, నడిపెక్క, సుభద్ర, భూపాల్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అరోగ్యశ్రీ మందకృష్ణా చొరవతో ను ఏర్పాటు

**కోవెలకుంట్ల, అగస్టు 8, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాంలో నేడు కొనసాగుతున్న అరోగ్యశ్రీ మందకృష్ణా మాదిగ్‌తోనే ఏర్పాటు చేయడము జరిగిందని రాజు మాదిగ్ అన్నారు. వర్గీకరణ కోసం కొనసాగు తున్న రిలే దీక్షలో సోమవారమ చిన్న పిల్లలు కూడా కూర్చుకున్నారు. ఈసందర్భముగా రాజు మాట్లాడుతూ మందకృష్ణా మాదిగ దీక్ష చేస్తుండగా ఒక ముస్లీం మహిళ వచ్చి తన బిడ్డకు గుండెకు రంధ్రము పడింది సహాయము చేయాలని అర్థించగా నాడు ప్రభుత్వంతో మాట్లాడి చేస్తానని అ రోజు హామీ ఇవ్వడము దీనిని నాటి సియం రాజశేఖరెడ్డి దానిని అసెంబ్లీలో చర్చించి ఏర్పాటు చేశాడని చెప్పారు.

# యాగంటి ఆలయానికి రూ.24.20లక్షల ఆదాయం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు8, ప్రభాతవార్త:** మండలంలోని యాగంటిక్షేత్రంలో సోమవారం నిర్వహించిన వివిధ వేలాల ద్వారా రూ.24.20లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పి.చంద్రశేఖర్‌రెడ్డి మరియు చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు తెలిపారు. టెంకాయల షాపు నిర్వహణకు రూ.15.50లక్షలు, బొమ్మల అంగడి నిర్వహణకు రూ.6.35లక్షలు, ఐస్‌క్రీమ్ విక్రయాలకు రూ.2.35లక్షల ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. ఈ వేలాలు ఆదాయాన్ని పరిశీలిస్తే గత ఏడాది కంటే ఈసారి రూ.7.90లక్షల అధికంగా ఆదాయం చేకూరినట్లు తెలిపారు. ఈ వేలంపాటలో చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి లతోపాటు పర్యవేక్షణ అధికారి మద్దిలేటి, ఆలయ సిబ్బంది, వేలంపాటదారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి -ఎమ్మార్పీఎస్

**కొత్తపల్లె, ఆగస్టు8, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు అన్నారు. సోమవారం ఐదవ రోజు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందల కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణచేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్‌ల సత్తా ఏమిటో చాటి చూపుతామని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లా ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాసు, రాజు, రంజిత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆజాదీ కా అమృత్సోవ్, హర్ ఘర్ తిరంగా

**జూపాడుబంగ్లా, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో వెలుగు ఎపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఆజాదీ కా అమృతోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొదుపు మహిళలు జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ సచివాలయల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృతోత్సం దేశ భక్తికి స్ఫూర్తి అన్నారు. త్యాగ ధనుల చరిత్రను భావితరాలలకు తెలియజేయాల్సి ఉందన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూరైయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందేనన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లలితావాణి మాట్లాడుతూ మహాత్మాగాంధీ విలువలు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణమ్మ, ఈఓఆర్‌డి మణిమంజరి, మండల సమాఖ్య ఓబిలు, సిసిలు ధన్‌సింగ్ నాయక్, గాంధీ, జయలక్ష్మి, జయపాల్ నాగేశ్వరావు, నాగన్న ,రమేష్, విఓఎలు గోపాల్, జ్యోతి, తిమ్మరాజు, ఉర్మత్‌బీ, బాలరాజు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# గడపగడపకు కాటసాని..

అభివృద్ధిలో ఆంధ్ర.. వైసిపి వాళ్లకోసం నవరత్నాలు కాదు..
ప్రశ్నించే టిడిపి వాళ్ల పథకాలు వద్దని రాసిస్తారా..



**కల్లూరు, ఆగష్టు, 08, ప్రభాతవార్త :** కల్లూరు మండలం సల్కాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ శారదమ్మ సర్పంచ్ మద్దిలేటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే ధర్మకర్తల మండల సభ్యులు వైసిపి కాంగ్రెస్ పార్టీ నంద్యాల అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను ఆర తీసి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నిష్పక్షపాతంగా కుల మతాలకు అతీతంగా మా నాయకుడు జగనన్న పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన నవరత్నాలలో భాగంగా ప్రతి పథకం అమలు చేశాడని పేర్కొన్నారు. టి డిపి అభిమానులు నాయకులు పథకాలను వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని ప్రశ్నించడం అవివేకం మీకు దమ్ము ధైర్యం ఉంటే వైసిపి ప్రభుత్వం పై దమ్ము చల్లిన టిడిపి అభిమానులు వైసిపి పథకాలు మాకు వద్దని రాసిస్తారని ఎమ్మెల్యే గాటుగా ప్రశ్నించారు. పేద ప్రజల కోసం గ్రామ సచివాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు సేవ చేసి వారు చెప్పిన వాళ్ళకి టిడిపి పథకాలు అమలయ్యే విధంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించిందని ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని తెలియజేశారు. కాబట్టి ప్రజా ప్రభుత్వం కావాలంటే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ లక్ష్మీకాంతరెడ్డి కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి అలియాస్ శివుడు వైసిపి నాయకులు చిన్న మద్దిలేటి గణ మద్దిలేటి ఆయా గ్రామాల వైసిపి నాయకులు గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్‌కే రక్షణ లేని పోలీస్ వ్యవస్థ

**నంద్యాల హాస్పటల్, అగష్టు 8, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో సామాన్యుడికి రక్షణ కల్పించలేని పోలీస్ యంత్రాంగం ఉందని జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిలో కానిస్టేబుల్ సురేంద్రను వెంటాడి ఆటోలో కిడ్నాప్‌చేసి దారుణంగా హత్యచేయడం పోలీస్ వ్యవస్థకే సిగ్గుచేటని హత్యచేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కమ్యూనిస్టు పార్టీలు సిపిఐ, సిపిఎం డిమాండ్ చేశాయి. సోమవారం వారి వారి కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర ఇశ రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, నాగరాజు, నరసింహులు మాట్లాడారు. నంద్యాల పట్టణంలో అరాచకాలు, హత్యలు, కాంట్రాక్టు హత్యలు పెరిగిపోతున్నాయని అసాంఘీక శక్తులు రాజ్యమేలుతున్నాయని అలాంటి వారిపై పోలీస్ వ్యవస్థ కఠినంగా వ్యవహారించాలని కోరారు. నంద్యాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పెందుకు జిల్లా పోలీస్ యంత్రాంగా కృషిచేయాలని వారు కోరారు. నంద్యాల అంటే శాంతికి మారుపేరని అలాంటి నంద్యాల్లో ఈమధ్య అల్లరిమూకలు, రౌడిలు, రౌడిషిటర్లు పెరిగిపోతున్నారని అమాయకులను బలితీసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం వల్ల పట్టణ ప్రజలు అదోళన వ్యక్తం చేస్తున్నారు పట్టణంలో ప్రధానకూడళ్లలో ఏర్పాటు చేసిన అన్ని సిసి కెమెరాలు పనిచేసేవిధంగా చూడాలనివ అదనంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. పోలీస్‌వ్యవస్థను పెంచి రక్షణ విధంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ఇచ్చినా పట్టించుకోని అధికారులు

- యూకాన్ షాపి అండ్ యూకాన్ సిటీ యూనియన్ అసోసియేషన్

**కర్నూలుక్రైం, ఆగస్టు8, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో యూకాన్ షాపులో వేలకు వేలు అద్దెలు చెల్లించి దుకాణాలను నడుపుతున్నామని కాని కొన్ని బంకుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని దుకాణదారులు సోమవారం కొత్తబస్టాండ్ దగ్గర నుంచి కలెక్టరేట్ వరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారులు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా అద్దె దుకాణలలో వివిధ వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కొన్ని బంకుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వాటిని కట్టడి చేయడానికి గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులు మరియు రాజకీయ నాయకుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని కాని ఈ సమస్య పరిష్కారంకావడంలేదని అందుకు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాగే కొనసాగితే మాకు చాలా ఇబ్బందికరంగా ఉందని వేలకు వేలు డబ్బులు షాపు యజమానులకు డిపాజిట్లు చేశామని వాటికి వడ్డీ డబ్బులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కాబట్టి ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని సిటీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి మరియు నగేష్‌లు కోరారు.

# చేనేతలను విస్మరించిన వైసీపి ప్రభుత్వం-బివి

**ఎమ్మిగనూరు. ఆగష్టు08 ప్రభాతవార్త:** వైసీపి ప్రభుత్వం అధికారం చేతపట్టినప్పటినుండి చేనేతలను విస్మరించి కల్లిబొల్లి మాటాలతో కాలయపన తప్ప చేనేతలకు చేసింది ఏమిలేదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు, సోమవారం స్థానిక బివి స్వగృహం నందు విలేకర్ల సమావేశాని ఏర్పటుచేశారు, ఈసమావేశంలో బివి మాట్లాడుతూ టీడిపి ప్రభుత్వంలో చేనేతలకు 45 సంవత్సరాలకే చేనేతలకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి పెన్షన్‌లు పంపిణి చేశామని ఇప్పుడు గుర్తింపు కార్డులు నిలిపివేసి నేతన్న నేస్తం అని సంవత్సరానికి రూ 24వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని లక్షలో చేనేతలు ఉంటే ఎదో ఒక కారణంతో వారిని నేతన్న నేస్తంకు దూరం చేస్తున్నారని సాక్షత్తు కర్నూలు పార్లమెంట్ ఎంపి సంజీవ్‌కుమార్ పార్లమెంట్‌లో కర్నూలు జిల్లాలో కోడుమూరు, ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతల్లో దాదాపు చేనేతలు 2లక్షలు మంది ఉన్నారని తెలిపారు, అయితే ఒక్క ప్రాంతము అంతమంది ఉంటే రాష్ట్ర మొత్తం 5లక్షలు మంది వరకు చేనేతలు ఉంటారని వారందరకి నేతన్న నేస్తం అందించాలని కాని రాష్ట్రం మొత్తం చేనేతలకు నేతన్న నేస్తం క్రిందా 80050 మందికి మాత్రమే వర్తింపుజేశారని మిగితా వారికి కూడా నేతన్న నేస్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేతలకు కరెంటు బిల్లులు పేంచి 300 యూనిట్లు ఉన్న వారికి పథకం వర్థంపదని, అలగే 1000 చదరపు అడుగుల స్థలం ఉంటే నేతన్న నేస్తం పంథకం తొలిగించడం జరిగిందని మండిపడ్డారు, చితికిన చేనేత బతుకులను బాగు చేసేందకు గతంలో ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్స్ పార్క్, 2 చేనేత క్లస్టర్‌లను మంజూరు చేశామని వైసిపి ప్రభుత్వానికి స్థానిక నాయకులు చేనేతలంటే ప్రేమ ఉంటే టెక్స్‌టైల్స్ పార్క్, చేనేత క్లస్టర్ పనులను పూర్తిచేయాలని పేర్కొన్నారు, చేనేతలకు సప్సిడి క్రిందా ముడి సరుకును అందించి చేనేత రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## దశమి ఉత్సవాల్లో కోట్ల సుజాతమ్మ



**ఆస్పరి,ఆగస్టు 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరజిల్లుతున్న చింతలాముని,నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలకు ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ హాజరై పూజలు నిర్వహించారు. చింతలా మునిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే నల్లారెడ్డి స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లారెడ్డి,చింతలామునిస్వాముల దయవల్ల పంటలు బాగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ వారు సుజాతమ్మను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈమె వెంట మాజీ విఆర్ఓ సీతారామిరెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు నరసప్ప,రహంతుల్లా,మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్,ఎస్ తిమ్మన్న,టిడిపి ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,సంజీవయ్య,కృష్ణ మూర్తి,మునిస్వామి,లింగమయ్య,రుస్తుం,మల్లేశప్ప,హనుమేష్,శివప్ప,కరీంసాబ్,సుదర్శన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దసెరిగేసు వేడుకలు

### - నేడు జలధి



: మహిళా వేషాధారణలో యువకులు

**మద్దికెర,ఆగస్టు 8,ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా హిందూ,ముస్లిం సోదరులు ఐక్యమత్యంగా జరుపుకునే మొహరం వేడుకలు 9వ రోజు సోమవారం పెద్ద సెరిగెత్తు వేడుకలు ఘనంగా జరిగాయి. మద్దికెరలోని పత్తికొండ పీర్ల మసీదులో భక్తులు హసేన్,హుసేన్ స్వాములను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. దర్గా,గంధం, అలీఅక్బర్,కుల్లాయి స్వామి పీర్ల దగ్గర భక్తుల కోలాహలంతో పీర్ల చావడిలు కిటకిటలాడాయి. ఇందులో భాగంగా పీర్ల చావడిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎం అగ్రహారంలోని హసేన్,హుసేన్,అలీఅక్బర్, వన్నూరు స్వామితో పాటు హిమామ్ కాశీంలను కొలువు ఉంచి భక్తులకు దర్శనం కల్పించారు. యడవలిలో హసేన్,హుసేన్, లాల్‌స్వామితో పాటు పలు స్వాములను కొలువు ఉంచడంతో భక్తులు తమ మొక్కులు చెల్లించి చక్కెర చదివింపులు చేపట్టారు. పెరవలిలోని వివిధ పీర్ల చావళ్లలో భక్తుల కోలాహలం,చక్కెర చదివింపులు నిర్వహించి మొహరం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు వివిధ వేషాధారణలతో అలంకరణ చేసుకుని తప్పెట్ల మోత మధ్య చిందులు వేశారు. అగ్నిగుండాల ముందు పెద్దఎత్తున కట్టెలు పేర్చి మంట వేశారు. దీంతో సాహుసేన్ అంటూ యువకులతో వృద్ధులు సైతం ఆటలాడారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

**నేడు జలధి :-** మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసిన పీర్ల చావళ్లలో 10రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన పీర్లు మంగళవారం జలధి కానున్నాయని నిర్వాహకులు తెలిపారు. తెల్లవారుజామున స్వామి వార్ల సవారి,సాయంత్రం భక్త జనవాహిని మధ్య యేటికి వెళతాయని వారు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితో పర్యవేక్షించారు.

**నేడు హంపలో పెద్ద సెరిగేసు :-** మండల పరిధిలోని హంప గ్రామంలో మంగళవారం పెద్దసెరిగేసు వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హుసేన్ పీర్లను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివస్తారని వారికి అన్ని సౌకార్యలు ఏర్పాటు చేసి స్వామి వారి దర్శనాన్ని కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలకు మరింత అందుబాటులో అధికారులు



కలెక్టరేట్‌లో డిఆర్వో నూతన కార్యాలయంను ప్రారంభించిన కలెక్టర్

**నంద్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజల వద్దకే పాలన అన్నచందంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అశయాలకు అనుగుణంగా కార్యాలయానికి వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలన్న అశయం మేరకు కలెక్టర్ కార్యాలయం భవనంలోనే నూతనంగా జిల్లా రెవిన్యూ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. నేటి నుంచి కలెక్టరేట్ కార్యాలయం నుంచే సేవలు అందించనున్నారు. గతంలో బిఎస్ఎన్ క్యాటర్స్‌లో ఉన్న డిఆర్వో కారా ్యలయంలో ఉన్న సెక్షన్ల దస్త్రాలు, పర్నిచర్ ఇతర వస్తువులను తక్షణమ మల్లించాలని అదేశించారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు సేవలు అందించేందుకు వీలుగా ఈకార్యాలయంలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అదేశించారు. కార్య క్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## జోన్-4లో ఉన్న మోడల్‌స్కూల్స్‌లో 155 పోస్టుల భర్తీకి దరఖాస్తులు

### – రాష్ట్ర విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్

**నంద్యాల విద్య, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు జోన్-4 పరిధిలోని జిల్లాల్లో ఏపీ మోడల్‌స్కూల్స్ నందు 155 పోస్టుల భర్తీకి అన్‌లైన్‌లో ఈనెల 17వ తేది వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాని విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు ఎం వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. జోన్-4 పరిధిలోని అనంతపురం, సత్యసాయి జిల్లా, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల్లో ఏపీ మోడల్‌సూ ్కల్స్ నందు పిజిటి 124, టిజిటి 31 కలిపి మొత్తం 155 పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో దరఖాస్తులు కోరుతున్నారు. అర్హతగల అభ్యర్థులతో పాటు ఇదివరకే గేస్టు ప్యాకల్టీగా పనిచేసిన అభ్యర్థులు కూడ అన్‌లైన్‌లో సిఎస్‌సి వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పిజిటి ఖాళీలు ఇంగ్లీషు 19, తెలుగు 1, బాటనీ 11, సివిక్స్ 11, కామర్స్ 8, కెమిస్ట్రీ 13, ఎకనామిక్స్ 5, మాథ్స్ 32, ఫిజిక్స్ 14, జువాలజి 10, మొత్తం 124 పోస్టులు. టిజిటి సబ్జెక్టు నందు ఇంగ్లీషు 8, జనరల్ సైన్స్ 2, హిందీ 3, మాథ్స్ 2, సోషల్ 2, తెలుగు 14 ఖాళీలున్నాయి. నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాని ్న సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు

### గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకర్

**గూడూరు,ఆగస్టు08,ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలు, కులమతాలు, వర్గాలకు స ంబంధం లేకుండా, ఎవరి సిఫార్సుతో పని లేకుండా అర్హులైన ప్రతి వారికి వైసీపి ప్రభుత్వం ఇంటివద్దకే సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ జే సుధాకర్ స్పష్టం చేశారు. గడప గడపుకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 43వ రోజు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గూడూరు నగరపంచాయితీలోకి సోమవారం ప్రవేశించగా స్థానిక మున్సిపల్ ఛైర్మెన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైఎస్ ఛైర్మెన్లు పీఎన్ అస్లాం, బోయ లక్ష్మన్న, పట్టణ కన్వీనర్ జులుపాల అబేల్, మాజీ జెడ్పిటీసీ ఎల్ వెంకటేశ్వర్లు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపి శ్రేణులతో కలసి ఎమ్మెల్యే గూడూరు పట్టణంలో పర్యటించారు. కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. గడప గడప కార్యక్రమంలో కొన్ని చోట్ల ఇంటి స్థలాలకు సంబందించి సమస్యలు ఆయన దృష్టికి రాగ వెంటనే రెవెన్యూ అధికారులకు అదేశించి వెంటనే పరిష్కరించడంతో కాలని వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరిగేలా, అవినీతికి తావు లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపి కౌన్సలర్లు కిశోర్, కాలాం, కుమార్,ఖలీల్, మునగాల ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ ముకుందా, ప్రవీణ్, కర్నూలు వైస్ ఎంపీపీ, గూడూరు మహేశ్వరెడ్డి, నాగలాపురం నరసింహరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జే సుధాకర్

## చట్టపరిధిలో న్యాయం - ఎస్పీ కౌశల్



స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) నా కుమారుడు ప్రతి రోజు మద్యం సేవించి ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడని కర్నూలు , కుమ్మరిగేరికి చెందిన అక్కమ్మ ఫిర్యాదు చేశారు. 2) నలుగురు సంతానం, నా భర్త మృతి చెందిన తర్వాత నా జీవనం చాలా ఇబ్బందికరంగా ఉందని ఉద్యోగాలు చేస్తున్న నా కుమారులు నన్ను, నా చిన్న కూమార్తె బాగోగులు చూడడం లేదని ఓర్వకల్లు మండలం, పూడిచెర్ల గ్రామానికి చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు .3) నాకు ప్రాణ హాని ఉంది రక్షణ కల్పించాలని కర్నూలు కు చెందిన రూఫస్ ఫిర్యాదు చేశారు. 4) కుమారులు ఆస్తి కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఆదెప్ప ఫిర్యాదు చేశారు .5) నా కుమార్తె ను తీసుకెళ్ళి , నా కుమార్తె భవిష్యత్తుకు ఆటంకం కలిగించిన వారి పై చర్యలు తీసుకోవాలని యనగండ్ల మండలంకు చెందిన బలరాముడు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, సిసియస్ డిఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కుందు నది ఒడ్డున గుర్తు తెలియని శవము లభ్యం



ఒడ్డున పడి ఉన్న మగ శవము

**కోవెలకుంట్ల,అగస్టు 8,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ శివారుల్లో ఉన్న కుందూ నది ఒడ్డున గుర్తు తెలియని మగ శవము లభ్యము అయిందని యస్ఐ చంద్రశేఖరరెడ్డి చెప్పారు. అయన తెలిపిన సమాచారము మేరకు కుందూ నది ఒడ్డున గుర్తు తెలియని శవము మూడు నాల్గు రోజుల క్రితము చనిపోయినదిగా కనిపిస్తుందని చెప్పారు.శవముపై ఎర్రటి రెడిమెడ్ షర్టుఉందని అలాగే శరీరాన్ని ఒడుగులు చేసినట్టు కనిపిస్తుందని చెప్పారు. వయస్సు 30నుండి 30సంవతసరాల లోపు ఉంటుందని చెప్పారు.

## సచివాలయాల్లో సర్వీసులు మెరుగుపర్చాలి - జిల్లా కలెక్టర్

### - స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు
### - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు



**కర్నూలు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రజలకు స్థాయిలో సర్వీసులు పెరగాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి కలెక్టర్ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..సచివాలయ సేవలపై సమీక్షలో భాగంగా జిల్లాలో తొమ్మిది సచివాలయాల్లో ఒక్క సర్వీస్ కూడా అందకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. అలాగే 14 మండలాలకు సంబంధించి 24 సచివాలయాల్లో కేవలం ఒక్క సర్వీస్ మాత్రమే అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంతమంది ఉద్యోగులు ఉండి కూడా ఒక్క సర్వీస్ కూడా అందించకపోతే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రస్తుతం సేవలన్నీ గ్రామ సచివాలయాల ద్వారానే జరుగుతున్నాయని, త్వరలో భూముల రిజిస్ట్రేషన్లు కూడా అక్కడి నుంచే జరుగునున్నాయన్నారు.. సచివాలయాల్లో సక్రమంగా సేవలు అందిస్తే, జిల్లా కేంద్రానికి ఇన్ని సమస్యలు రావని కలెక్టర్ గుర్తు చేశారు. సచివాలయాల్లో సర్వీసులు పెరిగేలా జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వీస్ లందించడంపై సచివాలయ ఉద్యోగులకు సెప్టెంబర్ నుంచి వర్క్ షాపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ జడ్పిసిఈఓను ఆదేశించారు.

స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ ఆదేశించారు.. ఒకే ఆఫీసు నుంచి రెండు దరఖాస్తులు రీఓపెన్ అయితే సదరు అధికారులను కలెక్టరేట్‌కు పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. కన్సిస్టెంట్ రిథంస్ యాప్ లో ఏఎన్ఎం,ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ల చే పాఠశాలల తనిఖీ 75% శాతం మాత్రమే నమోదు అయిందని, వంద శాతం పాఠశాలలను తనిఖీ చేసి, పరిశీలన అంశాలను కన్సిస్టెంట్ రిథంస్ యాప్‌లో నమోదు చేసే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డీఈఓ రంగారెడ్డిని ఆదేశించారు. జగనన్న గోరుముద్ద, సచివాలయాల తనిఖీలను చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.. 88 సచివాలయాల్లో ఈ -శ్రమ్ రిజిస్ట్రేషన్ జీరోగా ఉందని, వచ్చే గురువారం నాటికి రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోతే సంబంధిత ఎంపీడీవోలను జిల్లా కేంద్రానికి పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీ ఆన్లైన్ లీగల్ కేస్ కోర్టు మేనేజ్మెంట్ సిస్టం లో భాగంగా కోర్ట్ కేసుల నిర్వహణ ఆన్లైన్ అయిందన్నారు..ఆన్లైన్లో అప్లోడ్ అయి పెండింగ్ ఉన్న కేసులకు సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, కేసులు కంటెంప్ట్ కు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు..

## పోలీసులకు వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డులు



ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రశంస

**కర్నూలు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఆస్పరి , హాలహర్వి పోలీసు స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న జిల్లా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ షేక్ అక్బర్ భాషాను వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్‌కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ ను గుర్తించి , ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే వారిలో మరింత ఉత్సాహం పెరిగి, ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని, వారిని మరింత చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశ్యంతో జిల్లాలో బెస్ట్ వీక్లీ పర్ఫార్మెన్స్ ప్రశంసా పత్రాలను పోలీసు సిబ్బందికి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ సోమవారం తెలిపారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ షేక్ అక్బర్ భాషా ఆస్పరి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం అయిన విషయం గురించిన సమాచారాన్ని వెంటనే సేకరించి ఎటువంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పైఅధికారులకు సమాచారం అదించడంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడడంలో అప్రమత్తంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించారని జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసుల విధి నిర్వహణలో విధులకు, ప్రతిభకు తగ్గ గుర్తింపు లభిస్తే విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తారని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు సిబ్బందిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఇలాంటి అవార్డుల ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా ప్రశంసా పత్రం అందుకున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ షేక్ అక్బర్ భాషా జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు.

## జోరుగా వరినాట్లు



**గోనెగండ్ల ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి రైతులు తమ వ్యవసాయ పొలాల దగ్గర వరినాట్లు వేస్తున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 522 ఎకరాలు వరి నాట్లు వేస్తున్నారు.రైతులు బావులు,బోర్లు దగ్గర వరి నాట్లను వేస్తున్నారు. అలాగే గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ,దిగువ ప్రాంతలలో వరి నాట్లు సాగు జోరందుకుంది.సోనా మసూర్,జిలకర సోనా, 65డీపీ,తెల్ల హంస,కర్నూలు సోనా,రకాలను సాగు చేస్తున్నారు.ఐరన్‌బండ,ఎన్నెకండ్ల,హెచ్ కైరవాడి,వేముగోడు, గాజులదిన్నె,పుట్టపాశం,పెద్దనేలటూరు,గోనెగండ్ల గ్రామాల్లో అధికంగా వరి సాగు చేస్తున్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో నారాయణ ప్రతిభ





**కర్నూలు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో కర్నూలు నారాయణ విద్యాసంస్థలు మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల కోర్ డీన్ పి లింగేశ్వర్ రెడ్డి తెలిపారు. కర్నూలు నారాయణ కళాశాల నుండి దిలీప్ 99.92%తో 731 వ ఆల్ ఇండియా ర్యాంక్ మరియు కేటగిరి నందు 97వ స్థానం సాధించారు. సాహిల్ శ్రీకాంత్ 99.31%తో 6314 ఆల్ ఇండియా ర్యాంకు, అరుణ్ చందు 99.31%తో 6339 ఆల్ ఇండియా ర్యాంక్ మరియు కేటగిరి నందు 1299, యోగేంద్రసేనారెడ్డి 99.25%తో 6793 ఆల్ ఇండియా ర్యాంక్ పొందారు. షేక్ అప్పన్ 99.24%తో 6900 ఆల్ ఇండియా ర్యాంక్, తేజ 99.21%తో 72 59 ఆల్ ఇండియా ర్యాంక్ మరియు కేటగిరి నందు 1502 సాధించారు. మొత్తం మీద నారాయణ కళాశాలలు విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో వెయ్యిలోపు ఒక ర్యాంకు మరియు పదివేల లోపు 8 ర్యాంకులు 20 వేల లోపు 13 ర్యాంకులు 30 వేల లోపు 25 ర్యాంకులు 40 వేల లోపు 36 ర్యాంకులు 50 వేల లోపు 44 ర్యాంకులు సాధించారు అంతేగాక 371 మంది నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ లింగేశ్వర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డీన్‌లు, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 19 మంది డిబార్

### - పరీక్షలకు 1419 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలో ఇంటర్ పరీక్షలు మొదటి, రెండవ సంవత్సర పరీక్షలు ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు జరిగాయి. జిల్లాలో 84 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా జరిగిన ఇంటర్ పరీక్షలో ్ల 19 విద్యార్థులు మాల్‌ప్రాక్టిస్ కింద కాపీయింగ్‌కు పాల్పడుతుండగా స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది పట్టుకొని డిబార్‌చేసినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి, డివిఇఓ పగిడి వెంకటరామన్ తెలిపారు. పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9 మంది విద్యార్థులు, చిప్పగిరిలో ఒక విద్యార్థి, అలూరులో నలుగురు విద్యార్థులు, కర్నూలు సిటిలో 5 మంది విద్యార్థులు డిబార్‌కు గురయ్యారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు ఒకేసెంటర్‌కు చెందిన సెంటర్‌నంబర్ 10224లో 9 మంది విద్యార్థులు బుక్‌అయ్యారు. 10420 ఒక విద్యార్థి. రెండవ సంవత ్సరం విద్యార్థుల్లో సెంటర్ నంబర్10222లో ఇద్దరు, 10075లో ఇద్దరు, 10051లో ఒకరు, 10139లో నలుగురు విద్యార్థులు డిబార్ అయ్యారు. పరీక్షలకు 1419 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇందులో మొదటి ఏడాది విద్యార్థులు రెగు ్యలర్ విద్యార్థులు 10262కు గాను 751 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1022 మందికి గాను 79 మంది విద్యార్థులు, రెండవ ఏడాది రెగ్యులర్ విద్యార్థులు 7149కి గాను 560 మంది విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు 662కు గాను, 29 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను ఆర్ఐఓ నాలుగు కేంద్రాలు, డివిఇఓ 12 కేంద్రాలు, హెచ్‌పిసి 6 కేంద్రాలు, డిఇసి 19 కేంద్రాలు, స్క్వాడ్ 36 కేంద్రాలు ఇతర అధికారులు 72 కేంద్రాలను అకస్మిక తనిఖీచేపట్టారు. మొత్తంమీద ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్

**కర్నూలు మున్సిపాలిటి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందని ప్రజల వద్దకు వెళ్లి పనితీరు సమస్యలను పరిస్కరించాలని ముఖ్యమంత్రి ఇచ్చిన అదేశాల మేరకు కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం 40వ సచివాలయంలో నేతాజినగర్, కురువ వీదిలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వం పతకాలు ప్రతి ఇంటికి ఎన్ని రూపాలలో అందిం చారనేది తెలుసుకున్నారు. వారు ఆర్థికంగా అబివృద్ధి చెందాలని ప్రభుత్వం ఎన్నో విధాలుగా సహాయం అందిస్తుందన్న విషయాన్ని ప్రజలకు వివరించారు. పట్టణంలో పలువిధుల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలను ప్రజలు ఇచ్చిన సూచనలు, సలహాలకనుగుణంగా ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ హామి ఇచ్చారు. ప్రజలు వివరించిన సమస్యలను పరిష్కరిచాలని అధికారులను అదేశించారు. కార్పొరేటర్ కైప పద్మలత రెడ్డి, వైసీపీనాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్

## పలువురు నాయకుల మృతికి ఎమ్మెల్యే నివాళి

**పత్తికొండ,ఆగస్టు 8,ప్రభాతవార్త :** పట్టణంలో పలువురు నాయకులు సోమవారం మృతిచెందడంతో ఎమ్మెల్యే శ్రీదేవి నివాళులర్పించారు. అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మృతిచెందిన వైసిపి మండల కన్వీనర్,ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ బజారప్ప,అనారోగ్యంతో మృతిచెందిన పోచంరెడ్డి వాసుదేవరెడ్డి(వైసిపి నాయకులు పోచంరెడ్డి మురళీధర్‌రెడ్డి తండ్రి) భౌతికదేహానికి,పట్టణ షాదీఖాన కమిటీ మెంబర్ యాకూబ్ సతీమణి గుండెనొప్పితో మృతిచెందడంతో పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి,వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ మండల కన్వీనర్ బజారప్ప మృతి పార్టీకి తీరని లోటని మంచి సీనియర్ నాయకుడిని కోల్పోయామని కంటతడి పెట్టారు.



## స్పందన సమస్యలను వేగంగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రజా స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం ఆర్ఎ ఆర్ఎస్‌లోని సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. స్పందనలో పెండింగ్‌లో ఉన్న అర్జీలను క్లియర్ చేయాలని అదేశించారు. స్పందన పోర్టల్‌లో ప్రతిరోజు బియాండ్‌ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా చర్యలు తీసుకొని స్పందన రిఓపెన్ కేసులు పునరావృతం కాకుండా చూడాలని అదేశించారు. నాడు నేడు కింద నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ , ప్రహారిగోడలకు సంబంధించి బిల్లులు, ఖర్చు, జమ వివరాలను నమోదుచేయాలని అదేశించారు. వార్తపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై స్పందించి యాక్షన్ టెకెన్ రిపోర్టుతో పాటు రీజాయిండర్‌లు పంపాలని సంబంధింత జిల్లా అధికారులను కలెక్టర్ అదేశించారు. డోన్ మండలం కొచ్చెరువు నివాసి అవుల సుంకులమ్మ 756/2లో 2.5 ఎకరాలు తన పూర్వికుల నుంచి వచ్చిన పొలం సాగుచేసుకుంటున్నానని అన్‌లైన్ వేరేవారు చేసుకున్నారని నాకు న్యాయం చేయాలని కోరారు. దొర్నిపాడు మండలం డబ్ల్యు గోవిందిన్నె నివాసి బాలుడు తన సర్వేనం.910/3లో పొలానికి పట్టాదారు పాసుబుక్కు కోసం రెండు నెలల కిందట దరఖాస్తు చేసుకున్నానని పాసుబుక్కు ఇప్పిచాలని కోరారు. పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్‌కో సంస్థకు అప్పజెప్పిన రైతుల భూములకు నష్టపరిహారం చెల్లించలేదని 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు కలెక్టర్‌ను కోరారు. జిల్లాలో నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు 146 మంది వినతిపత్రాలు కలెక్టర్‌కు సమర్పించారు. ఈసమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ జిలా ్ల అధికారులను అదేశించారు.

## ప్రతి భారతీయుడి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలి



జాతీయ జెండాలను చూపిస్తూ మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**ఆదోనిటౌన్, ఆగస్టు08, ప్రభాతవార్త ;** ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కునిగిరి నీలకంఠ, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు విట్టా రమేష్ తెలిపారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. భారతీయుడు దేశభక్తిని చాటుకునేందుకు ఈనెల 15వ తేదీ వరకు 'ఆజాదికా అమృత్‌మహోత్సవ్'లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసే విధంగా ప్రతి భారతీయుడు చూడాలన్నారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీన యువసంఘర్షణ యాత్ర బహిరంగసభ జరుగుతోందని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు నాగార్జున, దత్త, అంజయ్, రాహుల్, వెంకటేష్ పాల్గొన్నారు.